## మసీదుల వద్ద పారిశుధ్యం మెరుగుపర్చాలని వినతి

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 28: రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున బన్సీలాల్‌పేట్‌లోని మసీదు వద్ద పారిశుధ్యం మెరుగు పరచాలని, వాహనాల అక్రమ పార్కింగ్‌ను తొలగించాలని బీఆర్ఎస్ డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ జావేద్ శుక్రవారం సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు.మసీదుల వద్ద ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కే లక్ష్మీపతి, ఏసరి శ్రీనివాస్, జనార్దన్, మహమ్మదీయ మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండీ నుసరత్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల పరిశీలన

శాస్త్రినగర్‌లో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 : అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆదేశాల మేరకు శాస్త్రినగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం రాత్రి బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు సహకారంతో డివిజన్‌లో అభివృద్ధి పనులను త్వరిత గతిన చేపడుతున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు ఎప్పటికప్పుడు స్పందించాలని ఆమె సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, రామప్పచారి, రాజు, ఇస్మాయిల్, బస్తీవాసులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

**● హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

బొల్లారం, ఫిబ్రవరి 28: విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహద పడతాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోయిన్‌పల్లి ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్డు లోని తార అనాథాశ్రమంలో మహిళా శిశు సంక్షేమాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నగరంలోని అనాథాశ్రమ పాఠశాలల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు ప్రదర్శన నమూనాలను తిలకించారు. అడవుల సంరక్షణ, సేంద్రీయ వ్యవసాయం, జంక్ ఫుడ్ తినడం వల్ల కలిగే నష్టాలు, పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలు, లిఫ్ట్ ఇరిగేషన్, మానవుడి అవయవాల పనితీరు వంటి వివిధ రకాల ప్రదర్శనలు చేపట్టారు. అనంతరం కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు సైన్స్ రంగంలో పోటీ పడుతూ ముందుకు సాగాలని సూచించారు. తార అనాథాశ్రమ నిర్వాహకులు జోస్ మాథ్యూ, జిల్లా సంక్షేమశాఖ అధికారి అఖిలేశ్వర్‌రావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఎస్పీ కళాశాలలో..**

బన్సీలాల్‌పేట్ : పద్మారావునగర్‌లోని

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ అనుదీప్

సర్దార్ పటేల్ కళాశాలలో జాతీయ సైన్స్ డేను శుక్రవారం సై-రన్ 2025 పేరుతో ఘనంగా నిర్వహించారు. లైఫ్ సైన్సెస్, కెమిస్ట్రీ, మ్యాథ మెటిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనకు టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సైంటిఫిక్ ఆఫీసర్ రజనీష్ దొంతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ సైన్స్‌లో అనేక ఆవిష్కరణలు చేపట్టి ప్రపంచం గర్వించే శాస్త్రవేత్తగా ఖ్యాతిగాంచారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్, ఎలోక్యూషన్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఎస్పీ కళాశాల పాలకమండలి చైర్మన్ హరినాథ్‌రెడ్డి, కార్యదర్శి రంగా రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత, వైస్ ప్రిన్సిపల్ అమర్నాథ్‌శర్మ, లైఫ్ సైన్సెస్ హెచ్ఓడీ ఎం.రజని, అధ్యాపకులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్ : ఎస్పీ కాలేజీలో ఉత్సవాలను ప్రారంభించిన వైర్మన్ హరినాథ్‌రెడ్డి

**చైతన్య పాఠశాలలో..**

సికింద్రాబాద్ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చైతన్య పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అమెరికన్ సిటిజన్, అతి కామ్ జనరల్ సర్జన్ డాక్టర్ గిరి, సీఈఓ (గౌకామ్ ప్రై. లి), ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ సౌమ్య, ప్రిన్సిపాల్ అబ్దుల్ ఘని, కనకరాజు, అశ్వని పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో..**

చిక్కడపల్లి : బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో శుక్రవారం నేషనల్ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్నెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టా శేఖర్, వైద్యులు మల్లికార్జున్‌యాదవ్, మనీషా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బండ్ల శ్రీధర్‌కుమార్ స్వామి, డాక్టర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి : శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

## తెలుగు సాహిత్య నిధి నోరి నరసింహశాస్త్రి

సంస్మరణ సభలో మాట్లాడుతున్న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమారుతీ శర్మ

ముషీరాబాద్ ఫిబ్రవరి 28 : ప్రచార మధ్యమాలు లేని కాలంలో రచయితలు తమ సాహిత్యం ద్వారా తెలుగు భాషా సంపదను పరిపుష్టం చేయడానికి కృషి చేశారని, వారిలో నోరి నరసింహశాస్త్రి తొలితరం సాహిత్య నిధి వంటి వారని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగ మారుతీశర్మ అన్నారు. త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికపై 'ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా బహుముఖ పండితుడు నోరి నరసింహశాస్త్రి సంస్మరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత న్యాయమూర్తి నాగమారుతీశర్మ నరసింహశాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నోరి నరసింహశాస్త్రి యవ్వన దశలోనే సాహిత్య రచన ప్రారంభించి పలు గ్రంథాలను రచించారన్నారు. ఆయనకు సంస్కృత, ఆంగ్ల, తెలుగు సాహిత్యాలపై అపార సాధికారత ఉందన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో కవి పెద్దూరి వెంకటదాసు, గాయకులు రామ్‌కుమార్, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన

## సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 28 : ఓయూలో విద్యార్థినులపై దాడి చేసి అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సంబంధిత సహారా ఏజెన్సీ సెక్యూరిటీ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని అధికారులను కోరారు. శుక్రవారం సెక్యూరిటీ సిబ్బంది వైఖరికి నిరసనగా ఓయూ వైస్ ఛాన్స్‌లర్ కార్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యూనివర్సిటీలో విద్యార్థినులకు రక్షణ లేకుండా పోయిందని, విద్యార్థినులకు రక్షణ కల్పించాల్సిన సెక్యూరిటీ గార్డులే వారిని వేధిస్తుండడం శోచనీయమన్నారు. విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ సిబ్బందిపై నిర్భయ చట్టం కింద కేసులు నమోదు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. సెక్యూరిటీ ఏజెన్సీతో ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని కోరారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# ఉద్యోగాల భర్తీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ముషీరాబాద్, ఫిబ్రవరి 28: ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. కామ్రేడ్ మోకాళ్ల రమేశ్ అధ్యక్షతన చంద్రపుల్లారెడ్డి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటిని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం సుమారు 35వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల వివరాలు, ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలను శ్వేతపత్రం ద్వారా వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక చదువుకున్న యువతీ, యువకులు తప్పుడు

సమావేశంలో మాట్లాడుతున్న కోలా లక్ష్మీనారాయణ

మార్గాలను ఎంచుకుంటున్నారన్నారు. ఒక పక్క రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, మద్యం, మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా సాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు వైద్యం, మెడికల్ మాఫియా ప్రజలను దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. మార్చి 23 నుంచి 30 వరకు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ 94వ వర్ధంతి వారోత్సవాలను గ్రామగ్రామాన జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రమేశ్, సహాయ కార్యదర్శులు బెజాడి కుమార్, భానుచందర్, సిద్ధేశ్వర్, ధరావత్ రవి, బండి రవి, సిద్ధులు, ధర్మేందర్, నరసయ్య, మనోహర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## అనుమల్ల శ్రీధర్‌కు డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ జియో ఫిజిక్స్ విభాగంలో అనుమల్ల శ్రీధర్ డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ రామ్ రాజ్‌మాథుర్ పర్యవేక్షణలో 'దక్షిణ అండమాన్‌లోని పోర్ట్ బ్లెయిర్‌లో షాలో యాక్లివ్ ఫాల్ట్ సిగ్నేచర్‌లను గుర్తించే రిమోట్ సెన్సింగ్ జియోఫిజికల్ టెక్నిక్స్' అనే అంశంపై చేసిన పరిశోధనగాను ఆయనకు ఓయూ ఎగ్జామినేషన్ అధికారులు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేయనున్నారు. తన పరిశోధన క్రమంలో ఆయన రూపొందించిన వివిధ పరిశోధనా పత్రాలు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. జగిత్యాలకు చెందిన శ్రీధర్‌కు డాక్టరేట్ రావడం పట్ల పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు శుభా కాంక్షలు తెలిపారు.

## మార్చి 23 నుంచి ఉస్మానియాలో టెక్నో కల్చరల్ ఫెస్ట్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 28: ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ కళాశాలలో మూడు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్‌ను మార్చి 23 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం యూనివర్సిటీ అధికారులు ఆవిష్కరించారు.

## సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28: ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. ఆర్యవైశ్య సంఘం గాంధీనగర్ ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీనగర్ లో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని శ్రీనివాస్ గుప్తా ప్రారంభించి మాట్లాడారు. ప్రజలంతా సేవాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. గాంధీనగర్ ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లంపేట రమేశ్‌రామ్, జిల్లా గౌరవయ్య, మల్లేశం, మహేశ్‌కుమార్, నాగభూషణం, కృష్ణమూర్తి, విశ్వనాథం, కేశవరాజు,నరేందర్,శంకరయ్య, సుధాకర్, రాజు, గోపాల్, పబ్బు శ్రీశైలం, పీ. రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28: ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్ అన్నారు. చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని కార్మికశాఖ కార్యాలయ సమీపంలో శుక్రవారం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. పొద్దుటూరు నరసింహారావు, చేపూరి బాలకృష్ణ, చేపూరి లక్ష్మణ్ సౌజన్యంతో అన్నదానం చేశారు. కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వినయ్ కుమార్. సంఘం అధ్యక్షుడు చేపూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేశ్, కోశాధికారి రవీందర్, మాజీ అధ్యక్షుడు సింగర రమేశ్, సురేందర్ గుప్తా, భిక్షపతి పాల్గొన్నారు.

## తెలంగాణ జానపద అకాడమీ ఏర్పాటు చేయాలి

సమావేశంలో పాల్గొన్న మురళీధర్ దేశ్‌పాండే, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28: తెలంగాణ జానపద అకాడమీ ఏర్పాటు చేసి రూ. 500 కోట్లు కేటాయించాలని జానపద అకాడమీ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు మురళీధర్ దేశ్‌పాండే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ జానపద కళాకారుల జేఏసీ సమావేశం శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ప్రజా సాంస్కృతిక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు మురళీధర్ దేశ్‌పాండే మాట్లాడుతూ.. తెలంగాణ జానపద వృత్తి కళాకారుల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయాలని రేవంత్‌రెడ్డి సర్కార్‌ను డిమాండ్ చేశారు. కళాకారులకు కళాబంధు ద్వారా 10 లక్షల రూపాయలు, రూ. 10వేల పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రవీంద్రభారతి జానపద కళాకారులకు హారతిగా ఉండాలని కోరారు. జానపద కళాకారులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని, లేనియెడల రవీంద్రభారతిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కొందూరు భాస్కర్ మాట్లాడుతూ.. కొలాటం, భజన బృందాలకు ఆధ్యాత్మిక ప్రచారం కోసం జీవన భృతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు గడ్డం సుధాకర్, ప్రొద్దుటూరు ఎల్లారెడ్డి, చంద్రబోస్, తాళ్లపల్లి సంధ్య, జనార్దన్, నిర్మల తదితరులు పాల్గొన్నారు

## బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య బదిలీ

బేగంపేట్ ఫిబ్రవరి 28: బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్యపై బదిలీ వేటు పడింది. ఇన్‌స్పెక్టర్ రామయ్యను సచివాలయం సెక్యూరిటీ వింగ్‌కు బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

**నూతన ఇన్‌స్పెక్టర్‌గా ప్రసాద్‌రావు**

బేగంపేట నూతన ఇన్‌స్పెక్టర్‌గా బీ. ప్రసాద్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌స్పెక్టర్ రామయ్య బదిలీ కాగా ఆయన స్థానంలో 2007 బ్యాచ్‌కి చెందిన ప్రసాద్‌రావు స్పెషల్ బ్రాంచ్ నుంచి బేగంపేటకు బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రసాదరావు గతంలో నగరంలోని అబిడ్స్, బంజారాహిల్స్ ట్రాఫిక్ విభాగాల్లో పని చేసినట్లు తెలిపారు. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం కల్పిస్తానని తెలిపారు.

## ఎనిమిది మంది జూదగాళ్ల అరెస్టు

బేగంపేట ఫిబ్రవరి 28: పేకాడుతున్న ఎనిమిది మంది జూదగాళ్లను శుక్రవారం ఉదయం మహంకాళి పోలీసులకు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ పర శురామ్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు కాలాసిగూడ రాజమొదలియార్ స్ట్రీట్‌లో పేకాడుతున్న ఓ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. ఎనిమిది మందిని సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వారి వద్ద రూ. 20 వేలకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, ఫిబ్రవరి 28 : ఆజామాబాద్ 11కేవీ పరిధిలో అయ్యప్ప, సాయిబాబా టెంపుల్స్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు అయ్యప్ప టెంపుల్ ఫీడర్ పరిధిలోని సాయి దత్త నర్సింగ్‌హోమ్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్, శివం, ఎరుకల బస్తీ తదితర ప్రాంతాల్లో, సాయిబాబా టెంపుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు సాయిబాబా కమాన్, ఆంధ్రాబ్యాంక్, శివం, హనుమంతరావు హౌస్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

# స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**● సీఎంకు విద్యార్థుల బహిరంగ లేఖలు**



పోస్ట్ కార్డులు ప్రదర్శిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

ముషీరాబాద్, ఫిబ్రవరి 28 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. శుక్రవారం విద్యానగర్‌లోని వివేకానంద డిగ్రీ కాలేజ్, ఏఆర్‌కే డిగ్రీ కాలేజీల విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డికి ఫీజు బకాయలు విడుదల చేయాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బహిరంగ లేఖలు రాశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపొంగి నాగరాజు, గ్రేటర్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మంద నవీన్, కె శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల పైచిలుకు స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని,రాష్ట్రంలో వెంటిలేషన్ పై ఉన్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలంటే ప్రస్తుతం ప్రవేశపెట్టి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో నిధుల కొరత కారణంగా మౌలిక వసతులు లేక విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో విద్యారంగాన్ని 15 శాతం నిధులు కేటాయిస్తామని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి విస్మరిస్తుందని ఆరోపించారు. ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని, మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పి విద్యా వ్యవస్థను పట్టించుకోవడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్ల పైచిలుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పీడీఎస్‌యూ ఉపాధ్యక్షుడు గడ్డం గౌతమ్, సహాయ కార్యదర్శులు అసిఫ్, శ్యామ్, మౌనిక, జాహ్నవి, అనూష తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన అవసరం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28: పౌర హక్కులపై ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని మారేడుపల్లి మండల తాసీల్దార్ భీమయ్య గౌడ్ సూచించారు. శుక్రవారం శాంతినగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన పౌర హక్కుల అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దైనందిన జీవితంలో పౌరహక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని పేర్కొన్నారు. పౌరహక్కులపై అవగాహన ద్వారా సమాజంలో ఎలా బతకాలో సమస్యలను ఎలా అధిగమించాలో తెలుస్తుందని తాసీల్దార్ సూచించారు. అనంతరం సదస్సుకు హాజరైన మహిళల సందేహాలను తాసీల్దార్ నివృత్తి చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ యూసీడీ ప్రాజెక్ట్ అధికారి శ్రీనాథ్, సీనియర్ అసిస్టెంట్ మోహన్, బస్తీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

బోయిగూడ పౌరహక్కుల అవగాహన శిబిరంలో మాట్లాడుతున్న రంజనియాదవ్

**బోయిగూడలో..**

బన్సీలాల్‌పేట్ : పౌర హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలు అమలులో ఉన్నాయని సికింద్రాబాద్ మండల డిప్యూటీ తాసీల్దార్ రంజనియాదవ్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐడీహెచ్ కాలనీలో నిర్వహించిన అవగాహన శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. కుల వివక్ష, అంటరానితనం, కులం పేరుతో ఎవరైనా దుషించినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. దళితుల హక్కులను కాపాడటానికి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంఎం రాజు, రమేశ్ బాబు, మధుర వీరన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల్లో చలనశీలత పెంపునకు కృషి

**● ఘనంగా వీల్ చైర్ దినోత్సవం**

బొల్లారం, ఫిబ్రవరి 28: బోయిన్‌పల్లిలోని జాతీయ మేధో దివ్యాంగుల సాధికారత సంస్థ(ఎన్ఐఈపీఐడీ)లో శుక్రవారం అంతర్జాతీయ వీల్ చైర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొబిలిటీ ఇండియా, హైదరాబాద్ సహకారంతో సహాయక పరికరాలు, సాంకేతికతపై ఇంటరాక్టివ్ సదస్సు నిర్వహించారు. ఎన్ఐఈపీఐడీ డైరెక్టర్ మేజర్ డాక్టర్ బీవీ రామ్‌కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ రకాల వీల్‌చైర్ల వినియోగం, సహాయక సాంకేతికత ప్రాముఖ్యంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని (ఎన్ఐఈపీఐడీ) థెరప్యూయటిక్స్ విభాగాధ్యక్షుడు డాక్టర్ యతీంద్ర కుమార్ సమన్వయం చేశారు. వివిధ రంగాలకు చెందిన పునరావాస నిపుణులు, దివ్యాంగుల తల్లిదండ్రులు, విద్యార్థులతో పాటు సుమారు 200 మంది కార్యక్రమానికి హాజరై ప్రయోజనం పొందారు. వీల్‌చైర్‌లు, సహాయక పరికరాల వినియోగంపై అవగాహన పెంచేందుకు, దివ్యాంగుల్లో చలనశీలతను పెంపొందించేందుకు ఏటా వీల్‌చైర్ దినోత్సవాన్ని జరుపుకుంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఐఈపీడీ ప్రిన్సిపాల్ (ఎస్ఈసీ)గణేశ్ శేరిగర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వేదుకల్లో పాల్గొన్న డైరెక్టర్ బీవీ రామ్‌కుమార్, ప్రిన్సిపాల్ గణేశ్ శేరిగర్

## ఘనంగా టైలర్స్ డే

కేక్ కట్ చేస్తున్న సనత్‌నగర్ టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

అమీర్‌పేట, ఫిబ్రవరి 28 : రెడీమేడ్ వస్త్రాలు మార్కెట్‌ను ముంచెత్తుతుండటంతో టైలర్స్ దుకాణాలు మూత పడే పరిస్థితి ఉన్నదని సన